అనునిత్యం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
బుధవారం 08 ఫిబ్రవరి 2023

కరాటే పోటీల్లో ఆర్జీయూకేటీ విద్యార్థిని ప్రతిభ

బాసర : జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవాలో ఇటీవల జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఆర్జీయూకేటీ విద్యార్థిని బండోజి లహరి బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించినట్లు ఆర్జీయూకేటి డైరెక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం బహుమతి సాధించిన విద్యార్థినిని ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కరాటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు, పీడీలు శ్యాంబాబు, రవికిరణ్, పీఈటీలు రఘువీర్, వసంత, స్వప్న పాల్గొన్నారు.



మహిళకు యువకుడి రక్తదానం

ఆదిలాబాద్‌రూరల్: రక్తహీనతతో బాధపడుతూ రిమ్స్‌లో చికిత్స పొందుతున్న గాదిగూడ మండలం కాండవ్ రాంపూర్ గ్రామానికి చెందిన జాదవ్ విజ్జిబాయికి జందాపూర్ గ్రామానికి చెందిన స్వామి రక్తదానం చేశారు. మహిళకు అత్యవసర సమయంలో రక్తం అవసరం కాగా వైద్యులు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ సామ రూపేష్‌రెడ్డిని సంప్రదించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. కుటుంబ సభ్యులు రూపేష్‌రెడ్డిని సంప్రదించగా ఆయన స్వామిని సంప్రదించారు. దీంతో యువకుడు ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. రక్తదానం చేసిన స్వామితో పాటు సహకరించిన రూపేష్‌రెడ్డికి మహిళ కుటుంబ సభ్యులు చవాన్ శివ్‌లాల్, గిరీష్ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రాజెక్టులు పూర్తయ్యేదెప్పుడో..?

- బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాకు అరకొర కేటాయింపులు
- చనాక-కోర్టతో ఈ ఏడాది నీళ్లివడం కష్టమే
- కుప్టి, గోముత్రి ప్రాజెక్టులపై ప్రస్తావన కరువు
- చివరి ఆయకట్టుకు నీరందక అన్నదాతల అవస్థలు

ఉమ్మడి జిల్లా సాగు నీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబిస్తోంది. తాజా బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించడంతో అవి పూర్తికావడం గగనంగా మారింది. కేవలం గేట్ల మరమ్మతులు, రోజువారీ కార్యకలాపాల నిర్వహణకే నిధులు ఇచ్చినట్లు తెలుస్తోంది. కాల్వల నిర్మాణం పూర్తి చేయడం, డిస్ట్రిబ్యూటరీ కాల్వల కోసం భూసేకరణ తదితర అంశాలను విస్మరించింది. కొన్ని ప్రాజెక్టులకు ఏండ్ల నుంచి ప్రతి బడ్జెట్‌లో కాగితాల్లో నిధులు కేటాయింపులు చేస్తున్నా.. విడుదల మాత్రం చేయడం లేదనే విమర్శలున్నాయి. ముఖ్యంగా తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దున పెన్‌గంగ నదిపై నిర్మించిన చనాక-కోర్ట బ్యారేజీకి సైతం నిధుల కేటాయింపుల్లోనూ అలసత్వం వహించినట్లు తెలుస్తోంది. ఈ బ్యారేజీకి సంబంధించి ప్రధాన కెనాల్‌ల నిర్మాణం పూర్తయినా డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం మాత్రం చేపట్టడం లేదు. వీటితో పాటు కొత్తగా చేపట్టాల్సిన కుప్టి ప్రాజెక్టు, గోముత్రి రిజర్వాయర్లకు సంబంధించి తాజా బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం జిల్లావాసులను నిరాశకు గురి చేస్తోంది.


గడ్డెన్న ప్రాజెక్టు

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లా సాగునీటికి తలమానికంగా ఉన్న వివిధ ప్రాజెక్టుల పూర్తిపై ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నాయి. గతం నుంచి ఈ ప్రాజెక్టులపై అలసత్వ ధోరణి కనిపిస్తోంది. ఫలితంగా అనేక ప్రాజెక్టులు పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు పంటలకు సాగునీటిని అందించలేకపోతున్నాయి. ప్రజాప్రతినిధుల పట్టింపులేమి.. ప్రభుత్వాల అలసత్వం కారణంగా జిల్లా ప్రాజెక్టుల పురోగతిపై ఏటా నిర్లక్ష్యమే కనిపిస్తోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 17 వరకు సాగునీటి ప్రాజెక్టులు ఉండగా ఏ ఒక్క ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందని దుస్థితి నెలకొంది. కొన్ని ప్రాజెక్టులకు ప్రతి ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నా విడుదల మాత్రం కావడం లేదు. మరికొన్నింటికీ కేవలం గేట్ల మరమ్మతులు, ప్రాజెక్టులో పూడిక తీత, పెండింగ్ బిల్లుల మంజూరు కోసమే కేటాయింపులు విడుదల చేస్తున్నారు. కానీ చాలా ప్రాజెక్టులకు కుడి, ఎడుమ కాల్వలు అసంపూర్తిగా ఉంటున్నా వాటిని పూర్తిచేయడంపై దృష్టిసారించడం లేదనే విమర్శలున్నాయి.


చనాక-కోర్ట బ్యారేజీ

అరకొర కేటాయింపులు..!

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు అరకొర కేటాయింపులు చేసింది. ఆయా ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు ఈ నిధులు ఏ మాత్రం సరిపోవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టు కోసం ఈ బడ్జెట్‌లో రూ.101కోట్లు కేటాయించింది. ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నా విడుదల చేయడం లేదు. కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇక్కడ ఎలాంటి పనులు జరగడం లేదు. మరోపక్క అడ ప్రాజెక్టు కుడి కాల్వ పూర్తయినా ఎడుమ కాల్వ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీని కోసం రూ.23.22కోట్లు కేటాయించింది. ఇక 2005లో జలయజ్ఞంలో భాగంగా ప్రారంభమైన జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు గత పదేండ్లుగా నిరుపయోగంగా ఉంది. నీటి నిల్వ, కాల్వల నిర్మాణం చేపట్టలేదు. తాజాగా ఈ ప్రాజెక్టు కోసం రూ.12కోట్లు కేటాయించింది. వీటితో పాటు మత్తడివాగుకు రూ.6.47కోట్లు, సాత్నాలకు రూ.3.20కోట్లు, వరదలతో నష్టపోయిన కడెంకు రూ.7.62కోట్లు, సదర్మాట్‌కు రూ.2.50కోట్లు, స్వర్ణకు రూ.2.50కోట్లు, గడ్డెన్నవాగుకు రూ.8.09కోట్లు, వట్టివాగుకు రూ.3.06కోట్లు, నీల్వాయికి రూ.5.50కోట్లు, పీపీరావు ప్రాజెక్టుకు రూ.1.01కోట్లు, ఎన్టీఆర్‌సాగర్‌కు రూ.1.01కోట్లు, ర్యాలీవాగు కోసం రూ.4.30కోట్లు కేటాయించింది. ఈ నిధులు ఆయా ప్రాజెక్టుల మరమ్మతులు, పూడికతీత, ఇతరాత్ర చిన్న పనులు చేపట్టేందుకు మాత్రమే సరిపోతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

చనాక-కోర్ట కాల్వల భూసేకరణకు ఆటంకం..!

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దున పెన్‌గంగ నదిపై నిర్మించిన చనాక-కోర్ట బ్యారేజీ పనులు 2015-16ఏడాదిలో ప్రారంభించారు. నిర్మాణం ఆలస్యం కావడంతో అంచనా వ్యయం కూడా పెరిగింది. ఇప్పటి వరకు బ్యారేజీ నిర్మాణంతో పాటు పంప్‌హౌస్, ప్రధాన కాల్వల పనులు పూర్తయ్యాయి. కానీ డిస్ట్రిబ్యూటరీ కాల్వలతో పాటు పిప్పల్‌కోటి రిజర్వాయర్‌లో భాగంగా కాల్వల కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. ఇందుకు సుమారు రూ.500కోట్ల వరకు అవసరం ఉంటుందని అంచనా వేశారు. కానీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కేవలం రూ.289.62కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ నిధుల్లో పెండింగ్ బిల్లులే సుమారు రూ.120కోట్ల వరకు ఉంటాయని తెలుస్తోంది. దీంతో తాజాగా కేటాయించిన నిధులు భూసేకరణకు కూడా సరిపోవు. దీంతో ఈ ఏడాది ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు సరఫరా చేయడం కష్టమేనని తెలుస్తోంది. మరోపక్క ప్రభుత్వం హామీనిచ్చిన నేరడిగొండ మండలం కుప్టి ప్రాజెక్టుతో పాటు భీంపూర్ మండలంలోని గోముత్రి రిజర్వాయర్‌కు నిధులు కేటాయింపుపై ఈ బడ్జెట్‌లో ప్రస్తావన లేకుండా పోయింది. దీంతో ఈ ప్రాజెక్టులు కేవలం సర్వేకే పరిమితమయ్యాయి.

పరువు తీస్తున్న దుర్గం శరత్‌చంద్రపై చర్యలు తీసుకోవాలి

- తహసీల్దార్ ఎండీ మునావర్ షరీఫ్



నవతెలంగాణ - కౌటాల

లంచాలు తీసుకుంటున్నాడని బ్లాక్‌మేల్ చేస్తూ పరువు తీస్తున్న దుర్గం శరత్‌చంద్రపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఎండీ మునావర్ షరీఫ్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని తాటినగర్ గ్రామ భూవివాదంపై శరత్‌చంద్ర మూడు రోజుల పాటు పీడీఎఫ్ పేపర్‌లో తాను లంచాలు తీసుకుంటున్నానని నిరాధారంగా వార్తలు రాశారని తెలిపారు. అతనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశానన్నారు. దుర్గం శరత్‌చంద్ర తండ్రి సర్వే నెంబర్ లేని పోరంబోకు భూమిని అదే గ్రామానికి చెందిన కొట్రంగి జోగాజీ, శంకర్‌కు 8 ఏండ్ల క్రితం అమ్ముకున్నాడు. దీనిపై శరత్‌చంద్ర ఎస్‌సీ, ఎస్‌టీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. దీనిపై కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఆర్‌ఐతో విచారణ చేయించి రిపోర్టు పంపించామన్నారు. ఓ రోజు దుర్గం శరత్‌చంద్ర తన కార్యాలయానికి వచ్చి పనులకు ఆటంకం కలిగించి, తనను దూర్భాషలాడారన్నారు. కబ్జా చేసుకున్న వారి నుండి లంచం తీసుకొని అనుకూలంగా రిపోర్టు చేశావని నన్ను భయబ్రాంతులకు గురిచేశాడని పేర్కొన్నారు. అతనితో తనకు ప్రాణహాని ఉందని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారుల పరువు తీస్తున్న శరత్‌చంద్రపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ సహేరాబాను బేగం సైతం డిమాండ్ చేశారు. తహసీల్దార్‌తో పాటు తాటినగర్ సర్పంచ్ రత్నం సోమయ్యను, కార్యదర్శిని కూడా భయబ్రాంతులకు గురిచేస్తూ పత్రికలో ఇష్టం వచ్చినట్టు రాసుకుంటూ వారి పరువు తీస్తున్నాడని, ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-ఖానాపూర్

కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మస్కాపూర్ గ్రామంలోని కంటి వెలుగును సందర్శించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు ఓ ఫార్ములా ఇచ్చి చేయమని చెప్పగా విద్యార్థులు ఫార్ములా పూర్తి చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఇంకా బాగా చదువుకోవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. అంతేకాకుండా కస్తూర్బా గాంధీ పాఠశాల, మన ఊరు మనబడి కింద పాఠశాలల నిర్మాణాలను పరిశీలించి నాణ్యాత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

దుర్గం ట్రస్ట్ చైర్మన్‌కు దళిత సంఘాల సన్మానం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

పేదలకు దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ అందించిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే జోగు రామన్న, జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం అభినందనియమని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సర్కాలే శివాజీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో దుర్గం శేఖర్‌ను బహుజన సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మంచి సేవలు అందజేస్తున్న దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్ జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భీం ఆర్మీ ఖానాపూర్ అధ్యక్షుడు పరత్వగ్ దత్త, మండల అధ్యక్షుడు ఉత్తం, దళిత సంఘం నాయకులు కె.శివాజీ, కాంరాజ్, పి.శివాజీ, రాజవర్ధన్, రజనీకాంత్, చంద్రసేన్, ప్రశాంత్, చరణ్, గజానంద్ పాల్గొన్నారు.

చోరీకి గురైన ద్విచక్ర వాహనం లభ్యం

నవతెలంగాణ-జైనథ్

మండలంలోని దీపాయిగూడ గ్రామంలో ఇటీవల చోరీకి గురైన ద్విచక్ర వాహనం లభ్యమైంది. ఏఎస్సై ఆత్మారాం తెలిపిన వివరాల ప్రకారం..దీపాయిగూడ గ్రామానికి చెందిన కూలీలు తెలిపిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దీపాయిగూడ గ్రామానికి చెందిన కృష్ణపెల్లి గంగమ్మ పత్తి చేనులో నిమ్మల నవీన్‌రెడ్డికి చెందిన ద్విచక్ర వాహనాన్ని దొంగలు వదిలివేసి వెళ్లారు. ఫోరెన్సిక్ విభాగానికి సమాచారం అందించామని, వారు వాహనంపై ఉన్న వేలిముద్రలను తీసుకున్నారని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

కలెక్టర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిశీలన



కడెం : మండలంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. త్వరలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవానికి మంత్రి కేటీఆర్ రానున్నారని, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని, పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటాలని, ఎవెన్యూ ప్లాంటేషన్ రోడ్డు కిరువైపులా నాటాలని అన్నారు. పట్టణ ప్రగతి పార్కు, ఓపెన్ జిమ్, ఇళ్ల ఆవరణలో ముందు వెనుక మొక్కలు నాటాలని, రోడ్డు గుంతలు లేకుండా సరి చేయాలని, ఎలాంటి పనులు పెండింగ్ ఉండకుండా పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీవో లింబాద్రి, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌గా గుండాయిపేట్ విద్యార్థి

నవతెలంగాణ - కౌటాల



ఆర్మీ జవాన్‌గా మండలంలోని గుండాయిపేట్ విద్యార్థి బోజ్‌రాజ్ ఎంపిక కావడం పట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గావుడె హన్మంతు విద్యార్థిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన దేశభక్తులు జవాన్, కిసాన్‌లేనన్నారు. జవాన్‌లు బార్డర్‌లో 24గంటల పాటు కావలా ఉంటేనే దేశం ప్రశాంతంగా ఉంటుందన్నారు. కర్షకులు నిరంతరం కష్టపడుతూ దేశానికి తిండిపెడుతున్నారని, వారి జీవన విధానాన్ని కొనియాడారు. సైనికుడు గోసలు పడుతూ తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి దేశ ప్రజల కోసం విధులు నిర్వర్తిస్తున్నాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాకేష్, శ్యాంసుందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
బుధవారం 08 ఫిబ్రవరి 2023

సీసీ కెమెరాలు నేత్రాల వంటివి : డీఎస్పీ

నవతెలంగాణ-జైనథ్

మన గ్రామాలలో ఉన్న సీసీ కెమెరాలు నేత్రాల వంటివని డీఎస్పీ ఉమేందర్ అన్నారు. మంగళవారం ఉదయం మండలంలోని బహదూర్‌పూర్ గ్రామంలో రూ.3లక్షల 50 వేలతో 17 కెమెరాలను అమర్చారు. ఈ సీసీ కెమెరాలను డీఎస్పీ ఉమేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క



గ్రామంలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ఇవి దొంగల బారి నుండి మనల్ని కాపాడుతాయని అన్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన నేరస్తులను తెలియపరుస్తాయని అన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో సీసీ కెమెరాలను ఆమర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, సర్పంచ్ రాధిక సాయినాథ్, సీఐ నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరె మరాఠా సంఘం జిల్లా అధ్యక్షునిగా జెకె.పటేల్

నవతెలంగాణ-భైంసా

ఆరె మరాఠా సంఘం జిల్లా అధ్యక్షునిగా జెకె సుదర్శన్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పట్టణంలోని నర్సింహా కల్యాణ మండపంలో రాష్ట్ర అధ్యక్షులు శివాజీ, రాష్ట్ర నాయకులు కిషోర్ దేశాయ్, ఆనంద్ రావు పటేల్, విఠల్ రావు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా పుండ్లిక్ రావ్ పటేల్, కార్యదర్శిగా నాగేందర్ పటేల్, కోశాధికారిగా లింగారామ్ పటేల్ ఎన్నికయ్యారు. సభ్యులుగా నవనీత్ పటేల్, దత్తురామ్ పటేల్, అనిల్ పటేల్, సుదర్శన్ పటేల్, నరహరి పటేల్, శివాజీ పటేల్, గంగాధర్ పటేల్ ఎన్నికయ్యారు.



రమాబాయి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



నవతెలంగాణ-ఉట్నూర్

బహుజన సమాజ హితం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్‌ను నేటి సమాజం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని దళిత సంఘాల జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్, ప్రజ్ఞాశీల్, స్వామి, కాటం రమేష్, మనోహర్, కేశవ్, లాజర్ అన్నారు. రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ అడుగు జాడల్లో నడువాలని అన్నారు. ఆమె త్యాగాలను ప్రపంచానికి చాటి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేనిదన్నారు. బహుజన సమాజ హితం కోసం నిరంతరం కృషి మహానియురాలనీ పేర్కొన్నారు. అంతకుముందు రమాబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బదిలీపై వచ్చి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాహుల్ రాజ్‌ను కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం జిల్లాలోని శాంతి భద్రతలు, తదితర అంశాలపై కలెక్టర్‌కు ఎస్పీ వివరించారు. ఈ సంవత్సరం జిల్లా అత్యంత సురక్షితమైన జిల్లాలలో దేశంలోనే ఐదవ స్థానాన్ని పొంది, రాష్ట్రంలో మొదటి స్థానాన్ని పొందిందని తెలియజేస్తూ జిల్లా ప్రజలు సురక్షితంగా, ఎటువంటి సమస్యలకైనా పోలీసులను ఆశ్రయించవచ్చుని నమ్మకంతో, ప్రశాంత వాతావరణంలో ఉన్నారని తెలియజేశారు.

ఫిష్ పాండ్‌ల పరిశీలన



నవతెలంగాణ-కడెం

మండలంలోని నచ్చన్ఎల్లాపూర్‌లో ఉపాధిహామీ చట్టం కింద నిర్మించే ఫిష్ పాండ్ పనులను ఎంపీడీఓ లింబాద్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని, కొలతల ప్రకారం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు గంగన్న, ఎంపీఓ జయదేవ్, ఎఫ్ఏ కమలాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంఈఓ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-బేల

మండలంలోని అవాల్‌పూర్, రంకం, పొన్నాల పాఠశాలలను మంగళవారం ఎంఈఓ గంగుల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి వారి పిల్లల సామర్థ్యాలు ఉండేటట్లు చూడాలని అన్నారు. బదిలీలు, పదోన్నతులు పక్కన పెట్టి విద్యార్థుల చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం పూర్తి అయ్యే వరకు ఉన్న చోటనే ఉండి పని చేయాల్సి ఉంటుందని అన్నారు.

పేస్కేల్ వర్తింపజేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

పేస్కేల్ వర్తింపజేయాలని జిల్లా టీఏల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఏల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రాజు మాట్లాడుతూ గత కొంతకాలంగా సంఘం ఆధ్వర్యంలో పనిచేస్తుండటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేస్కేల్ వర్తింపజేయాలని కోరారు. అదేవిధంగా టీఏడీఏలు, స్త్రీలకు మెటర్నటి లీవ్స్, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సతీష్, నాయకులు, రాజేందర్, శివకుమార్, నరేందర్, అనురాధ, రామకాంత పాల్గొన్నారు.

విద్యుత్ కోతలకు నిరసనగా వంటావార్పు



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని బీరవెల్లి గ్రామాల్లోని 33/11 కేవి సబ్ స్టేషన్ వద్ద మంగళవారం అనధికార విద్యుత్ కోతలకు నిరసనగా రైతులు వంట వర్పు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. అనధికార విద్యుత్ కోతలను ఆపి, పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకోవడం తప్ప ఆచరణలో పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. దినంలో 12 గంటలు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ఎడ్‌బిడ్ మల్లన్న జాతర

- కుస్తీ పోటీల్లో పాల్గొన్న మల్ల యోధులు
- కుస్తీపోటీలను ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ
- భారీగా తరలివచ్చిన జనం



నవతెలంగాణ-ముథోల్

మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలోని మల్లన్న దేవుని జాతర మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. నిర్మల్ జిల్లాతో పాటు ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, కామరెడ్డి, మహారాష్ట్ర నుండి సైతం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి మల్లన్న దేవుని దర్శించుకున్నారు. ఆలయంలో సాముహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. కోరిన కోరికలు నెరవేర్చే ఇలవేల్పుగా ఇక్కడ ప్రాంత ప్రజల నమ్మకం. ఈ జాతర సందర్భంగా సుమారు 20వేలకు పైగా భక్తులు తరలివచ్చి మల్లన్న దేవుని దర్శించుకున్నారు. ఆలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. జాతరలో ప్రత్యేక ఆకర్షణగా రంగులరాట్నాలు నిలిచాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు.

కుస్తీపోటీలకు తరలివచ్చిన మల్లయోధులు...

జాతరలో భాగంగా మంగళవారం ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో సుమారు లక్ష రూపాయలతో జాతరలో కుస్తీపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను భైంసా ఆడిషనల్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రారంభించారు. తెలంగాణ నుండే కాకుండా మహారాష్ట్ర నుండి సైతం మల్లయోధులు తరలివచ్చి కుస్తీ పోటీలో పాల్గొన్నారు. ఈ కుస్తీపోటీలు మధ్యాహ్నం నుండి సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగాయి. వీటిని తిలకించేందుకు భారీగా భక్తులు తరలి వచ్చారు. పారితోషకాన్ని అందించారు. ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముధోల్ సీఐ వినోద్ ఆధ్వర్యంలో ఎస్సై తిరుపతి పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు చేపట్టారు. జాతరకు భైంసా నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడిచాయి.

ప్రత్యేక పూజలు చేసిన అడిషనల్ ఎస్పీ...

ఎడ్‌బిడ్ మల్లన్న దేవున్ని మంగళవారం భైంసా అడిషనల్ ఎస్పీ కాంతి లాల్ పాటిల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దేవుని ప్రసాదం అందజేసి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు గ్రామస్తులు రూ.2.5లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు లావణ్య రవీందర్ రెడ్డి, సర్పంచ్ స్వర్ణలత దత్తు, నాయకులు భూమన్న , సాయం రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాములు, ఉదయ్, మల్లేష్, విఠల్‌రెడ్డి, దిగంబర్, గురుప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-దస్తురాబాద్

కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి సూచించారు. దస్తురాబాద్ మండల పర్యటనలో భాగంగా మంగళవారం పెరికపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. మొదటిసారిగా తమ గ్రామానికి వచ్చిన నూతన కలెక్టర్ వరుణ్ రెడ్డిని సర్పంచ్‌లు అప్పని ప్రభాకర్, నిమ్మ తోట రాజమణి శివయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. శిబిరంలో ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం అదే గ్రామంలోని నర్సరీలను, స్మశాన వాటికను పరిశీలించి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. అక్కడి నుండి ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి, రైతులకు హార్టికల్చర్‌పై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దస్తురాబాద్ ఎంపీపీ సింగారి కిషన్, జెడ్పీటీసీ శారదా శ్రీనివాస్, ఆత్మ కమిటీ వైస్ చైర్మెన్ అప్పని రాజు, అధ్యక్షులు ఐలయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల తహసీల్దార్ లక్ష్మి, ఎంఈఓ మధుసూదన్ రావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

24 గంటలు విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-తలమడుగు

24 గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని మండలంలోని కజ్జర్ల రైతులు సబ్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఎమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామ రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు వెళ్లి అధికారులను నిలదీశారు. అతివృష్టితో ఖరీఫ్ పంటలు నష్టపోయామని కనీసం రబీ పంటలోనైనా నష్టాన్ని పూడ్చుకునేందుకు రైతులు శ్రమిస్తున్నప్పటికీ విద్యుత్ కోతలు విధించడంతో రబీ పంటలు సైతం ఎండిపోయే దశకు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రబీ పంటలోనైనా ఆర్థికంగా ఎదుగుదామంటే విద్యుత్ కోతలు విధించడంతో రబీ సాగులో కూడా అవకాశం లేదని సబ్ స్టేషన్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన వారిలో రైతులు తలారి తిరుపతి, చింతలపెల్లి అశోక్ రెడ్డి, తాండ్ర నడిపెన్నా, అశోక్ రెడ్డి, హరీష్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్‌లు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

- నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-ఖానాపూర్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా చేయాలని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని కుమురం భీమ్ చౌరస్తాలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి కేటీఆర్ రానున్నారని పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. క్రీడా ప్రాంగాణాలను ఏర్పాటు చేయాలని, పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటాలని సూచించారు. ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను రోడ్డుకిరువైపులా నాటాలని అన్నారు. పట్టణ ప్రగతి పార్కు, ఓపెన్ జిమ్, ఇండ్ల ఆవరణలో ముందు వెనుక మొక్కలు నాటాలని అన్నారు. రోడ్డు గుంతలు లేకుండా సరి చేసి వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఎలాంటి పనులు పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ తహసీల్దార్ రాజమోహన్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, మున్సిపల్ కమీషనర్ రత్నాకర్ రావు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్

నవతెలంగాణ-బాసర

క్రీడలతో మానసికొల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. మంగళవారం బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి గ్రౌండ్‌లో బాసర ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మీడియా క్రికెట్ లీగ్ పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడలతో స్నేహభావం పెంపొందించుకోవచ్చని అన్నారు. ఇలాంటి పోటీలను మరెన్నో ఏర్పాటు చేయాలని ఏఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, మొదటి మ్యాచ్ బాసర ప్రెస్ క్లబ్ రెవిన్యూ అధికారులతో పరిచయం చేసుకుని బ్యాట్ పట్టి మ్యాచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ముధోల్ సీఐ వినోద్ రెడ్డి, బాసర ఎస్సై మహేష్, సర్పంచ్ లక్ష్మణరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నర్సింగ్ రావు, సర్పంచ్‌ల



సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బి ప్రసాద్, ప్రింట్ మీడియా అధ్యక్షుడు విజయ్ కుమార్, మీడియా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆప్తోమెట్రిస్ట్ పోస్టు ప్రావిజనల్ జాబితా విడుదల

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఆప్తో మెట్రిస్ట్ పోస్టు ప్రావిజనల్ జాబితాను విడుదల చేశామని డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌హెచ్ఎం పరిధిలోని ఆప్తోమెట్రిస్ట్ ప్రావిజనల్ జాబితాను తమ కార్యాలయ నోటీసు బోర్డులోను అధికారిక డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఆదిలాబాద్.తెలంగాణ.గావ్.ఇన్ లోను ఉంచామని తెలిపారు. అభ్యర్థులు తమ అన్ని వివరాలు సరిచూసుకొని పొరపాట్లు ఉంటే నేటి నుండి ఫిబ్రవరి 10 వరకు నేరుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ పని దినాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటలలోపు అర్జీలు అందజేయాలని కోరారు.

కండ్లకు గంతలతో నిరసన



నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో పనిచేస్తున్న 300 ఓసీఎస్ స్టాఫ్ నర్స్‌ల 8నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ, రిమ్స్ ఎదుట తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. మంగళవారం కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అన్నమొల్ల కిరణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ కాంట్రాక్టు స్టాఫ్ నర్సులకు 8నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించకుండా మానవత్వాన్ని మరిచి ఇన్ని రోజులు కాలయాపన చేస్తున్న రిమ్స్ డైరెక్టర్, సూపరింటెండెంట్, అకౌంట్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు రాజ్యలక్ష్మి, వనజ, చంద్రకళ, పుష్పలత, వెంకటలక్ష్మి ఉన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత



నవతెలంగాణ-అదిలాబాద్ రూరల్

మండలంలోని 54 మంది లబ్దిదారులకు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గండ్రత్ రమేష్ రూ.54లక్షల 6వేల 240 విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ కుమ్ర లక్ష్మి రాజు, వైస్ ఎంపీపీ కుమ్ర జంగు పటేల్, ఆత్మ చైర్మెన్ జిట్ట రమేష్, ఏఎంసీ వైస్ చైర్మెన్ బొమ్మ కంటి రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెట్టు ప్రహ్లాద్, సేవ్వ జగదీష్, సర్పంచ్‌లు అశోక్, భూమన్న, గంగారం, లక్ష్మణ్, సురేష్, ఎంపీటీసీ బిక్కి గంగాధర్, తహసీల్దార్ శివురాజ్, ఎంపీడీఓ శంకర్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మంగళవారం మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈనెల 10, 11, 12 తేదీల్లో బీహార్‌లోని పాట్నాలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు సౌకర్యవంతంగా ఎన్టీఆర్ మైదానాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆయా పోటీల్లో విజయం సాధించి, రాష్ట్రానికి, జిల్లాకి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పద్మనాభగౌడ్, సెక్రటరీ శ్యాముల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మంచాల శ్రీకాంత్ యాదవ్, పీఈటీలు సత్తయ్య, దేవేందర్, వెన్నెలా, రాజేందర్, సాయి కుమారి, ప్రధానోపాధ్యాయులు మహేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పాఠశాల పనుల పరిశీలన



నవతెలంగాణ-నార్నూర్

మన ఊరు మన బడిలో భాగంగా పాఠశాలలో చేపడుతున్న పనులను మంగళవారం ఏంఈఓ ఆశన్న పరిశీలించారు. ఈ సందర్భంగా గాదిగూడ మండలంలోని పర్సవాడ, అర్జుని, లోకారి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. చేపడుతున్న పనులలో నాణ్యత పాటించాలని గుత్తేదారులను అదేశించారు. అదేవిధంగా పర్సవాడ(కె) పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయురాలుకు సేవా పుస్తకం అందజేశారు. వారి వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

డీఎం అండ్ హెచ్ఓలోని ఎన్‌హెచ్ఎం పరిధిలో మెడికల్ ఆఫీసర్ ఆయుర్వేద (5), మెడికల్ ఆఫీసర్ హోమియోపతి (1) ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వివరాల కోసం కార్యాలయ నోటీస్ బోర్డును పరిశీలించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తు ఫారంలను ఈనెల 20 వరకు అన్ని పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్లో ఆర్టీసీకి 2శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర బడ్జెట్లో ఆర్టీసీకి రెండు శాతం నిధులు కేటాయించాలని ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ టి.దివాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిపోలో గేటు ధర్నా నిర్వహించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీకి రాష్ట్ర బడ్జెట్లో రెండు శాతం నిధులు కేటాయించాలని, కేటాయించిన నిధులను ప్రతి నెల ఆర్టీసీకి విడుదల చేయాలని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై వేధింపులను ఆపాలని పెంచిన పని భారాన్ని వెంటనే తగ్గించాలన్నారు. సీసీఎస్‌కు ఆర్టీసీ ఇవ్వాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలని, ఆర్టీసీలో యూనియన్ అనుమతించి, వెల్ఫేర్ బోర్డులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు సుధాకర్, ఉమేష్, రవి, బిక్షపతి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం అనుమానస్పద స్థితిలో లభ్యమైన సంఘటన మంగళవారం రామకృష్ణాపూర్ పరిధిలోని తిమ్మాపూర్ రాళ్లవాగులో చోటుచేసుకుంది. మృతదేహాన్ని చూసిన స్థానికులు రామకృష్ణాపూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాధ్ కేకన్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఘటన స్థలంలో ఒక ద్విచక్ర వాహనం లభ్యమయింది. అనంతరం ఫోరెన్సిక్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు. మృతుడిపై గాయాల ఆధారంగా ఎవరైనా హత్య చేసి ఉంటారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

ఫీజు వేధింపులపై విద్యార్థి తండ్రి నిరసన

- వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళన



నవతెలంగాణ-మంచిర్యాల

ప్రైవేటు కళాశాల యాజమాన్యం ఫీజుల కోసం వేధింపులకు గురి చేస్తోందని విద్యార్థి తండ్రీ వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన సంఘటన మంగళవారం పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. గుడిగంటి దిలీప్ కుమార్ అనే విద్యార్థి తండ్రి మహేందర్ తన కుమారుని సర్టిఫికెట్ల కోసం ట్యాంక్ ఎక్కారు. స్థానిక ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన కుమారుని ఉన్నత చదువులు చదివేందుకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వాలని కళాశాల యాజమాన్యాన్ని కోరగా పూర్తిస్థాయిలో ఫీజులు చెల్లించాలని యాజమాన్యం స్పష్టం చేయడంతో ఆందోళనకు దిగాడు. కళాశాల యాజమాన్యం నిర్వాకం పట్ల జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులకు తెలియజేశారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకొని అతడిని శాంతింపజేసి ట్యాంక్‌పై నుంచి కిందకి తీసుకువచ్చారు.

మున్సిపల్ కమిషనర్ భార్య ఆత్మహత్య

నవతెలంగాణ-మంచిర్యాల



మృతురాలు జ్యోతి(ఫైల్)

మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ భార్య జ్యోతి(40) ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఆదిత్య ఎన్క్లేవ్‌లో నివాసం ఉంటున్న కమిషనర్ బాలకృష్ణ ఉదయం విధులకు హాజరయ్యేందుకు వారి ఇద్దరి పిల్లలను స్కూల్‌కు వదిలిపెట్టేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయం నుంచి ఇంటికి తిరిగి రాగా తలుపులు వేసి ఉండడంతో బలంగా తలుపులు తెరిచారు. బెడ్ రూమ్‌లో తన భార్య జ్యోతి ఉరి వేసుకుని ఉండటంతో నిర్ఘాంతపోయాడు. సమాచారం తెలుసుకున్న సీఐ నారాయణ నాయక్‌తో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఖమ్మం నుంచి వచ్చాక వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. తల్లి మృతదేహాన్ని చూసి పిల్లలు అమ్మ అంటూ నాన్నను అడుగుతున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఘటన విషయం తెలిసిన మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు చేరుకొని కమిషనర్‌ను పరామర్శించారు.

పత్తి కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా చూడాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పత్తి కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కనీస మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ రాజేశ్యాం అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పక్క రాష్ట్రాలలో చెల్లిస్తున్న విధంగా పత్తి కనీస మద్దతు ధర చెల్లించాలని రైతు సంఘాల ప్రతినిధులు అదనపు కలెక్టర్‌ను కోరారు. రైతులు, మిల్లుల యజమానులు సమన్వయంతో పరస్పరం సహకరించుకోవాలని, మిల్లర్లు క్యాష్ కటింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, మిల్లుల యజమానులు, రైతు సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వేలంపాటలో స్థానికులకే దక్కిన దుకాణాలు

నవతెలంగాణ-జైపూర్

వేలాల జాతరను పురస్కరించుకుని ఏర్పాటు చేయనున్న దుకాణాలకు సంబంధించి మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటను స్థానికులే దక్కించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 18 నుండి 20 వరకు కొనసాగే జాతరకు గ్రామ పంచాయతి తరఫున దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్యాగ శామల, ఎంపీటీసీ బుడె రాజేశ్వరి ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. కొబ్బరి కాయల దుకాణాలకు రూ.4.15 లక్షలకు స్థానికుడు గోదారి రాములు, వాహణాల పార్కింగ్ నిర్వాహణకు రూ.2.95 లక్షలకు సుందిళ్ల దేవయ్య, బోలోపేలాలు విక్రయించుటకు రూ.41 వేలకు స్థానికుడు గోదారి రాజయ్య వేలం పాటలో దుకానాలు దక్కించుకున్నారు. బహిరంగ వేలం పాటల నిర్వాహణలో స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ అనిల్ కుమార్, గ్రామ పంచాయతి ఉప సర్పంచ్ డేగ నగేశ్, మండల బీఆర్ఎస్ నాయకులు గోదరి లక్ష్మన్, మేడి తిరుపతి, గ్రామ పంచాయతి కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి

నవతెలంగాణ-రెబ్బెన

మండలం గుండా వెళ్లే రహదారిలో ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీ కొని ప్రమాదానికి గురైన వారిని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి మంగళవారం ఆస్పత్రికి తరలించి మానవత్వాన్ని చాటారు. ఆసిఫాబాద్ జిల్లా కోసర గ్రామానికి చెందిన చౌహాన్, కైలాశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో అదే మార్గంలో వెళ్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి వివరాలు అడిగి తెలుసుకొని, వారిని అంబులెన్స్ ఎక్కించి బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే వరకు అక్కడే ఉన్నారు. అనంతరం వైద్యాధికారులతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆమె కోరారు.

చిరుధాన్యాల పంటలపై దృష్టి పెట్టాలి

- ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

చిరుధాన్యాల పంటలపై రైతులు దృష్టి కేంద్రీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బెల్లంపెల్లి కృషి విజ్ఞాన కేంద్రం, భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ హైదరాబాద్ సంయుక్తంగా తిర్యానీ మండలంలోని సుంగాపూర్‌లో పంపిణీ చేసిన జొన్న రకపు వ్యవసాయ క్షేత్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలపై ఆదిమ గిరిజనులైన కొలాం, తోటి కులస్తులు దృష్టి కేంద్రీకరించాలన్నారు. దీనివల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించినందున రైతులు కేవలం ఉత్పత్తిపైనే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. మారుమూల గ్రామాల్లో చిరుధాన్యాల పంటలు వేసేలా అవగాహన కల్పించిన పరిశోధకులను అభినందించారు. కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.రాజేశ్వర్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని వెనుకబడిన మారుమూల సుంగాపూర్, పంగిడిమాదరం, లక్మీపూర్, మొర్రిగూడెం గ్రామాలలోని కొలాం, తోటి తెగకు చెందిన 600 మంది రైతులు సాగు చేస్తున్న సాంప్రదాయ రకాలకు బదులుగా, అధిక పోషక విలువలు కలిగిన అధిక దిగుబడులను ఇచ్చే సిఎస్వి 29 ఆర్ జొన్న రకాన్ని ఎంపిక చేయబడిన రైతులకు పంపిణీ చేశామని అన్నారు. జొన్న విత్తన ఉత్పత్తిపై విలువ ఆధారిత ఉత్పత్తుల పైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. అంతేగాక రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైన దృష్టి సారించాలని సూచించారు. అనంతరం గిరిజన ఉప ప్రణాళిక కింద సుంగాపూర్, లక్మీపూర్, సాలిగూడ గిరిజన రైతులకు ఉచితంగా పిండి గిర్నీల పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ, హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డా.శ్యామ్ ప్రసాద్, కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డా. శివకృష్ణ, ఆసిఫాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మిలింద్, మండల వ్యవసాయ అధికారి తిరుమలేశ్వర్, శాస్త్రవేత్తలు నాగరాజు, డా.తిరుపతి, డా.సూగన్న, టెక్నికల్ ఆఫీసర్స్ రఘునాథ్ కులకర్ణి, కుమారస్వామి, తిర్యాని మండల ఎంపీడీఓ సత్యనారాయణసింగ్, సుంగాపూర్ సర్పంచ్ పాండు భాయ్, ఖైరిగూడ సర్పంచ్ బాదీ రావు, తిర్యాని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సాగర్, శ్రావణ్, ముత్తయ్య, ఆదిత్య పాల్గొన్నారు.

సీఐటీయూ పోరాట ఫలితమే వేతనాల పెంపు



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం(సీఐటీయూ) జిల్లా నాయకులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 నుంచి రూ.3 వేలకు పెంచిందని అన్నారు. శనివారం ప్రభుత్వం జీఓను విడుదల చేయడాన్ని హర్షం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో అప్పులు తెచ్చి వంటలు చేసి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాల ఫలితంగా గత సంవత్సరం అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించి అమలు చేయలేదని అన్నారు. గత ఏడాది మార్చి 15న అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుంచి అమలు చేస్తూ ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కోరారు. ఈ నెల 15వ తేదిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల కన్వీనర్ విలాస్, నాయకులు రవి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ దివాకర్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు హంస, మండల నాయకులు శకుంతల, కమల, విమల, గౌరు, నిమ్మ, లక్ష్మీ రాధ పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-నస్పూర్



పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో విద్యార్థులు రాణించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అన్నారు. మండల ప్రయివేట్ పాఠశాలల సంఘం ట్రస్మ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం సంజీవరెడ్డి, అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ శ్రీరాంపూర్ ఎస్సై మానస మిమ్స్ కాలేజ్ కరస్పాండెంట్ శ్రీనివాస రాజు పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహద పడతాయని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నస్పూర్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యతో పాటు క్రీడలలో, సంస్కృతిక కార్యక్రమంలో ప్రోత్సహిస్తున్న తీరు అభినందించాల్సిన విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం గోవిందరాజు, 6వ వార్డు కౌన్సిలర్ పూదరి కుమార్, ట్రస్మ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాజేంద్రపాణి, మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, గౌరవ అధ్యక్షుడు దేవన్న, మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మైదం రామకృష్ణ, కోశాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి తీరుపై తల్లిదండ్రుల నిరసన



నవతెలంగాణ-కాగజ్‌నగర్‌రూరల్

అందవెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అనీత విద్యార్థుల పట్ల అనుసరిస్తున్న తీరుకు నిరసనగా తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మేకర్తి గంగన్న పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయురాలికి సర్దిచెప్పినా దురుసుగా మాట్లాడడంతో ఎంఈఓకు సమాచారం అందించారు. ఎంఈఓ చేరుకుని విచారణ చేపట్టారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు తప్పనిసరిగా తనకు ఇంగ్లీష్ లోనే విష్ చేయాలని, మే ఐ కం ఇన్ అనే లోపలికి రావాలని చదువురాని తమను హేళనగా మాట్లాడుతోందని వాపోయారు. విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా ఇంటికి పంపిస్తోందని తెలిపారు. తాము ఇంటికి తాళాలు వేసి పొలం పనులకు వెళ్తామని, విద్యార్థులను ఇంటికి పంపితే వారు ఇంట్లో ఉండలేక బడిలో ఉండలేక బయట తిరగాల్సి వస్తోందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులతో, స్వీపర్‌తో సైతం దురుసుగా తన ఇష్టానుసారం ప్రవర్తిస్తోందని, భోజనం సైతం సక్రమంగా పెట్టడం లేదన్నారు. ఉపాధ్యాయురాలితో ఎంఈఓ మాట్లాడి వైఖరి మార్చుకోవాలని సూచించారు.

రేపే కంటి వెలుగు కార్యక్రమం

కోటపల్లి : మండలంలోని అలుగామ గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అలుగామ గ్రామ సర్పంచ్ కుమ్మరి సంతోష్ తెలిపాడు. మంగళవారం గ్రామంలో కంటి వెలుగుపై అవగాణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశానుసారం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

వివాదాస్పద భూమిని పరిశీలించిన డీఈఓ



నవతెలంగాణ-భీమారం

మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణ భూమికి సందభంధించి కొంత కాలంగా వివాదం చోటుచేసుకోవటంతో మంచిర్యాల జిల్లా విద్యా అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం స్థలాన్ని పలిశీలించారు. ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో బాగంగా పాఠశాల ప్రహరీ గోడను నిర్మిస్తున్న క్రమంలో సంబంధిత భూమి తమదని ఓ వ్యక్తి అడ్డుకుంటుండగా పనులు నిలిచి పోయాయి, ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ గద్దె రాంరెడ్డి, ఎంఈఓ రాధాకృష్ణ, స్కూల్ హెచ్ఎం కైలాష్‌తో కలిసి పరిశీలించారు. భీమారం శివారు 680 సర్వే నెంబర్‌లోగల ఈ భూమికి సంబంధించిన వివాదంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

కోమటిచేనులో కంటి వెలుగు శిబిరం

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని కోమటిచేను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాంటెంకి శ్రీనివాస్ అధ్యక్షతన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కంటి వెలుగు శిబిరానికి హాజరు కాగా వైద్యులు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దుర్గం పోశం, ఎంపీటీసీ నవనందుల చంద్రమోళి, ఉప సర్పంచ్ దుర్గం సూర్య ప్రకాష్, పిట్టల సుమన్, రాంటెంకి వాడేవ్, కార్యదర్శి గుర్రం ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల్కర్ సాయిరాం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా ఉందని విద్య రంగానికి తీవ్ర అన్యాయం చేశారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల్కర్ సాయిరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈ సంవత్సరం విద్యారంగం కోసం కేవలం రూ.19093 కోట్లు మాత్రమే కేటాయించిరాని, 6.57 శాతంతో సరిపెట్టి విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసే విధంగా కుట్ర జరుగుతుందని అన్నారు. కేజీ టు పీజీ విద్య అందిస్తామన్న ప్రభుత్వం కేవలం 6.57 శాతం మాత్రమే విద్యకు కేటాయించడం పట్ల ఈ ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో తెలియజేస్తుందని అన్నారు. విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలని, అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-భీమారం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమని రమాబాయి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆమె జయంతిని పుర్కరించుకొని పలువురు సర్పంచులు, నాయకులు కలిసి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బాబా సాహేబ్ విజయాలకు కారణమైన రమాబాయి, తన త్యాగాల పుణాదులపై బాబా సాహేబ్‌ను ఒక మేను పర్వతంగా నిలబెట్టిందన్నారు. అలాంటి త్యాగశీలిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ప్రతీ భారతీయుడిపై ఉందన్నారు. కారన్యక్రమంలో వొడేటి బలరాంరెడ్డి, రేషవేని శ్రీనివాస్, ఆకుదారి తిరుపతి, కొత్తపల్లి సర్పంచ్ తిరుపతి, ఎల్కేశ్వరం సర్పంచ్ సమ్మయ్య, పెద్దల బాపు, వడ్లకొండ మల్లేష్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 125వ జయంతిని బౌద్ధ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగరాడె రాజు, దుర్గం తిరుపతి, పట్టణ అధ్యక్షుడు రోహిదాస్, గణేష్, సంజయ్, రమాబాయి మహిళా మండలి సభ్యులు లలిత, ప్రేమలత, స్వాతి పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు బీహార్ రాజధాని పాట్నాలో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సట్ల శంకర్, పీఈటీ కోట యాదగిరిల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సాయికుమార్ 8వ తరగతి చదువుతున్న సంకీర్త్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. విద్యార్థులు పోటీలకు బయలుదేరగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్ సిబ్బంది వారిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేసు ఉపేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కిరన్, హౌజ్ మాస్టర్లు యాతం శ్రీనివాస్, అధ్యాపకులు కోసరి మహేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-తాండూర్

రేచిని గ్రామపంచాయతీలో గ్రంథాలయానికి స్థలం కేటాయించాలని వివేక్ యువసేన బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి భాస్కర్‌గౌడ్ కోరారు. మంగళవారం తాండూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ రేచిని గ్రామ పంచాయతీలోని విద్యార్థులు తమ చదువుల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి బాసర ట్రిబుల్ ఐటి, శ్రీమేధా వంటి విద్యాలయాల్లో ఉచితంగా ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని అన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తే పాఠశాల విద్యార్థులతో పాటు, ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే పేద, మధ్య తరగతి యువతి, యువకులకు ఎంతగానో మేలు చేకూరుతుందన్నారు. గ్రంథాలయం కోసం స్థలం కేటాయించాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సోమయ్య, ఆనంద్, మదూకర్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పని దినాలు కల్పించాలి

నవతెలంగాణ-దండేపల్లి

జాబ్ కార్డు కలిగిన ప్రతి ఉపాదిహామి కూలికి పూర్తి పని దినాలు కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని మేదరిపెట్ గ్రామంలో జరుగుతున్న డిస్ట్రిబ్యూటరీ కెనాల్ డీస్టీలింగ్ ఉపాధి పనులను ఆయన ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి మాట్లాడారు. సౌకర్యాలు కల్పిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు దినసరి కూలీ రూ.250 వచ్చే విధంగా పనిచేయాలని కనీసం ఐదు నుండి ఆరు గంటల పని చేసేలా చూడాలన్నారు. ఎండ తీవ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి పనులను ఉదయం ఏడు గంటలకే ప్రారంభించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఈ వారంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

భూమిపూజ కార్యక్రమానికి హాజరుకావాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

హైదరాబాద్‌లో నిర్మించనున్న ఆరె కుల సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ఈ నెల 15న చేపట్టే భూమి పూజ కార్యక్రమానికి ఆరె కులస్తులు హాజరుకావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెనుకబడిన కులాల అభివృద్ధికి పాటుపడుతూ భవనం నిర్మాణానికి గతంలో నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఆరెకుల బాంధవులు భాగస్వామ్యంతో భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు కానున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోలె వికాజీ, సిర్పూర్ మండల అధ్యక్షుడు చంకపూరె శంకర్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సంతోష్, మండల గౌరవాధ్యక్షుడు ఎలుములె శంకర్, ఉపాధ్యక్షుడు శ్యాంరావు, దివాకర్, నందాజీ, భగవాన్, సుధాకర్, రవీందర్, రమేష్ పాల్గొన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
4
బుధవారం 08 ఫిబ్రవరి 2023

ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించుకోవాలి

జైపూర్ : మండలంలోని శివ్వారం గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేట్ కేంద్రంలో ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించుకోవాలని సర్పంచ్ ఆవిడపు గణేష్ కోరారు. నిత్య జీవితంలో ప్రతి అవసరానికి ఆధార్ కార్డు అవసరమవుతున్నందున అప్‌డేట్ చేయించుకోవడం అనివార్యంగా భావించాలని కోరారు. భారత ప్రభుత్వం సూచించిన మేరకు వ్యక్తిగత వివరాలతో కూడిన సమాచారం అందించి ఆధార్ కార్డును ధృవీకరించుకోవాల్సిన అవసరమని తెలిపారు. ఆధార్ అప్‌డేట్ లేకుంటే రేషన్‌కార్డు ద్వారా బియ్యం, ఆసరా పింఛన్, రైతుబంధు, బ్యాంకు లావాదేవీల నిర్వాహణకు ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. ఆధార్‌కార్డుతో పాటు ఓటర్ ఐడీ లేదంటే బ్యాంకు ఖాతా బుక్కు వెంట తీసుకుపోవాలని, అప్‌డేట్ కోసం రూ.50 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.



యువకులకు వాలీబాల్ కిట్టు అందజేత

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండలంలోని చెడ్వాయి గ్రామంలో గ్రామ సర్పంచ్ చౌదరి సుజాత శ్రీనివాస్ వాలీబాల్ క్రీడాకారులకు మంగళవారం వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామని, క్రీడా సామగ్రిని అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చౌదరి శ్రీనివాస్, సత్తన్న, షేక్ బాబు, వార్డు సభ్యులు బుజాడి వెంకటేశ్, సత్తన్న, అనిల్‌రాజు పాల్గొన్నారు.



రమాబాయి జయంతి వేడుకలు



నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో రమాబాయి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ మండలాధ్యక్షుడు సిరిపురం భీమయ్య ఆధ్వర్యంలో రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బౌద్ధ మహాసభ మండల ఉపాధ్యక్షుడు దుర్గం తిరుపతి, తాలుకా గౌరవాధ్యక్షుడు డాక్టర్ లహన్‌రాజ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రేమానంద్ పాల్గొన్నారు.

కౌటాల : మాతా రమాబాయి 125వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని బుద్ధవిహార్ ప్రాంగణంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దాగాం పత్రు, కమిటీ సభ్యులు దుర్గం జీవన్‌దాస్, దుర్గం కాశీనాథ్, రావుల రోమాజీ, ముడిమడుగుల శంకర్, దుర్గం భీంరావు, కిశోర్ పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలో రమాబాయి అంబేద్కర్ 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ అజయ్‌కుమార్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బండె తుకారాం, బౌద్ధమహాసభ అధ్యక్షుడు ఉప్రె జయరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్రె రోశన్, నాయకులు రాజేశ్వర్, అరుణ్, గుణవంత్‌రావు, దీపక్, దేవాజీ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ - జైనూర్

మారుమూల మండలానికి మంచి సేవలందించి జిల్లా స్థాయిలో అవార్డు దక్కించుకోవడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, ఎంపీడీఓ ప్రభుదయ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సం రోజున ఉత్తమ అవార్డు పొందిన సూపరింటెండెంట్ రాంచందర్‌కు శాలువాలు కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అత్యుత్తమ సేవలందించినందుకు అభినందించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందడంలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఉత్తమ సేవలందించి కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత ప్రజలకు అన్ని శాఖల అధికారులు మరిన్ని సేవలందించి మండలానికి మంచిపేరు తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, కోఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్ ఖాన్, ఐకేపీ ఏపీఎం సుజాత, ఈజీయస్ ఏపీఓ నరేష్, ఎంపీడీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గౌతమ్, మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, బీఆర్ఎస్ యువ నాయకుడు మెస్రం అంబాజీ, పెందూర్ మోహన్, జాదవ్ ధరమ్‌సింగ్, ఎంపీటీసీ కుమ్ర భగవంత్‌రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ - వాంకిడి

మండలంలోని తమేళ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ విమలాబాయి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలున్న వారికి సరైన కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని అంగన్‌వాడీ నిర్వాహకులకు ఆమె సూచించారు. అనంతరం గుడ్లు, సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదె మారుతి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ
డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) మంచిర్యాల కార్యదర్శి సంకె రవి



నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ నియోజకవర్గం పరిధి నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలం ఉన్న కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఆర్థిక తోడ్పాటు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్నా కడుపు నిండా తిండి, ఉండడానికి ఇల్లు లేని పేదలు ఉండడం బాధాకరమన్నారు. దీనికి పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని మండిపడ్డారు. పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలో గ్రామ పంచాయతీల వారీగా అర్హులను గుర్తించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, స్థలం ఉన్న వారికి నిర్మించుకోవడానికి డబ్బులు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే సందించకుంటే పార్టీ ఆధ్వర్యంలో పేదలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర పున్నం, జిల్లా కమిటీ సభ్యులు బోడంకి చందు, చెన్నూరు పట్టణ అధ్యక్షులు ఎండి ఆవేజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జక్కుల మారన్న, నాయకులు ప్రకాష్, భాగ్యరాజు, గంగాధర్, గిరిజన సంఘం నాయకులు సిడాం రమేష్, శ్రావణ్, ఎస్ఎఫ్ఐ నాయకుడు శ్రీకాంత్, ఎండి కరీమా పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి ప్రణాళికల తయారీ పూర్తి చేయాలి



నవతెలంగాణ-జైపూర్

మండల పరిధిలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ ఆదేశించారు. యాప్ ఇన్స్‌పెక్షన్‌లో భాగంగా మంగళవారం మండల కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణుల అవసరాలు, గ్రామ పంచాయతీ వసతుల కల్పన దృష్టితో టీపీడీపీ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు రూపకల్పన చేయాలని ఎంపీడీఓ సత్యనారాయణను ఆదేశించారు. మండల పరిధిలో ఇప్పటి వరకు అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసిన గ్రామ పంచాయతీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించారు. స్థానికంగా పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. నర్సరీలో పెంచతున్న మొక్కల వివరాలు, వాటి జాతులు అడిగి తెలుసుకున్నారు. వేసవి ఎండలు ముదురుతున్నందున రోజు వారిగా మొక్కలకు సమృద్ధిగా నీరు అందించాలని సూచించారు. అవసరమైన సందర్భంలో మొక్కల సంరక్షణకు షెడ్ నెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

సెంట్రింగ్ ప్లేట్స్ దొంగిలించిన నలుగురి అరెస్ట్

- రూ. 6.80 లక్షల విలువైన 844 ప్లేట్స్ స్వాధీనం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో సెంట్రింగ్ ప్లేట్ల దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను సిర్పూరు(టి) పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్లు ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం కాగజ్‌నగర్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. జిల్లాలోని సిర్పూరు(టి), ఈజ్‌గాం, రెబ్బెన, తాళ్లగురిజాల, ఆసిఫాబాద్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో సెంట్రింగ్ ప్లేట్లు దొంగతనానికి గురవుతున్నాయి. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలో కేసులు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. మంగళవారం సిర్పూరు (టి) పోలీసు స్టేషన్ పరిధిలోని వెంకట్‌రావుపేట ఎక్స్ రోడ్డు వద్ద ఎస్ఐ డీకొండ రమేష్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేపడుతుండగా టాటా ఎస్ వాహనం (టీఎస్20టి 4464) రాగా పోలీసు సిబ్బంది తనిఖీ చేశారు. సిర్పూరు (టి)కి చెందిన సురేష్ టేకేదార్, గాడం విష్ణు, కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం నజ్రుల్ నగర్‌కు చెందిన కార్తీక్ మండల్, పల్లవ్ మండల్‌లు సెంట్రింగ్ ప్లేట్లను తరలిస్తుండడంతో వారిని విచారించారు. వీరంతా పలు ప్రాంతాలలో దొంగిలించిన సెంట్రింగ్ ప్లేట్లను మహారాష్ట్రలో విక్రయించేందుకు తరలిస్తున్నారని తెలిసింది. వీరి నుండి 105 ఐరన్ సెంట్రింగ్ ప్లేట్లను స్వాధీనం చేసుకున్నారు. సిర్పూరు (టి) మండలం హీరాపూర్‌లోని సురేష్ టేకేదార్‌కు చెందిన చేనులో దాచి ఉంచిన 739 ఐరన్ సెంట్రింగ్ ప్లేట్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ. 6.80 లక్షల విలువైన 844 ఐరన్ సెంట్రింగ్ ప్లేట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. జల్సాలకు అలవాటు పడ్డ ఈ నలుగురు వ్యక్తులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో వీటిని దొంగిలిస్తున్నారని వివరించారు. మధ్యాహ్నం సమయంలో ఆయా ప్రాంతాలలో తిరిగి నిర్మాణ దశలో ఉన్న భవనాలను గుర్తించడం, రాత్రి సమయంలో అక్కడ ఉన్న సెంట్రింగ్ ప్లేట్లను దొంగిలించి అమ్మడం వీరికి అలవాటుగా మారిందని తెలిపారు. ఈ కేసు విషయంలో ప్రతిభ కనబర్చిన కౌటాల సీఐ బుద్దేస్వామి, ఎస్ఐ డీకొండరమేష్, అదనపు ఎస్ఐ రాకేష్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. వీరికి నగదు రివార్డులు అందించారు. ఈ విలేకరుల సమావేశంలో కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కౌటాల సీఐ బుద్దె స్వామి, సిర్పూరు (టి) ఎస్ఐ డీకొండ రమేష్, అదనపు ఎస్ఐ రాకేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

శిశువులకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ బి.సుజాత, ఎం.సుజాత, జె.విజయ, ఎల్.అన్నపూర్ణ అన్నారు. మంగళవారం గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన అంగన్వాడీ టీచర్ల శిక్షణ సమావేశంలో మాట్లాడారు. ఐఎల్ఎ శిక్షణలో భాగంగా 11, 12, 13, 14 మాడ్యూల్స్ గురించి అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు. అదనపు ఆహారం, వయసుతో పాటు వచ్చే మార్పు, బలహీన నవజాతి శిశువుల సంరక్షణ, అతి తీవ్ర లోప పోషణను ఎలా గుర్తించాలో అంగన్వాడీ టీచర్లకు వివరించారు. అనారోగ్యంతో ఉన్న శిశువులకు ఆహారం ఎలా అందించాలో అంగన్వాడీ టీచర్లకు తెలిపారు. ఈ సమావేశంలో తాంసి, తలమడుగు, మేడిగూడ, సైద్‌పూర్ సెక్టర్స్ అంగన్వాడీలు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 308 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal ..... Disputant
And
VENKATA RAMANA EDAPU, & Others .... Opponents

To,
OP-1 Venkata Ramana Edapu, S/O. Poshetty, Aged About: 46years, Occ: Lab Technician,Sri Chandana Pvt Hospital Nirmal, R/O. H No 1-63, Post Vill-Dhani, Mdl:Sarangapur, Dist-Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Nirmal.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 295 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
VENKATESH NAGULA, & Others .... Opponents

To,
OP-3 Naveen Kondoji, S/O. Narsaiah, Aged About 32 Years, Occ: Police Constable-222 Ar Adilabad, R/O. H.No.11-47/32/1, Ganesh Nagar, Adilabad, Dist: Adilabad,Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 300 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
ANIL KUMAR MEGHAVATH, & Others .... Opponents

To,
OP-3 Ravi Kumar Pinnaboina, S/O. Laxmaiah, Aged About 44 Years, Occ: Conductor, T.S.R.T.C Adilabad Depot, R/O. Plot No.43, Kailash Nagar, Adilabad, Dist : Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 301 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
NARSING AGGIMALLA, & Others .... Opponents

To,
OP-1 Narsing Aggimalla, S/O. Poshetti, Aged About: 54years, Occ: Agriculture, R/O. H.No.3-26, Vill: Ponnari, Mdl:Tamsi, Dist: Adilabad,Telangana
Op-2 Ushanna Peddiniti, S/O. Ashanna, Aged About 49 Years, Occ: Police Constable-2484 Ar Adilabad, R/O. Vill: Ponnari,Mdl: Tamsi, Dist: Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 275 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
VINOD EPPA & Others .... Opponents

To,
OP-4 Sai Kumar Mekala, S/O Devanna, Aged About 25 Years, Occ: Police Constable A.R Adilabad, R/O. H.No:1-1-64, Shanthi Nagar, Adilabad, Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

CHANGE NAME

I, MOHAMMED ANEES FARHEEN W/O MOHAMMED KALEEMUDDIN (New Name) R/O: 1-2-19/A24, Moulana Abul Kalam Azad Nagar, Eidgaon, Nirmal, Dist: Nirmal, T.S, was changed my name as **MOAHMMED ANEES FARHEEN W/o MOHAMMED KALEEMUDDIN** instead of my old name **ANEES PARVEEN W/0 MOHAMMED KALEEM KHAN,** Hence I am changing my name in my Passport No. **K4144839** issued at Hyderabad on **03-07-2012,** Expired date **02-07-2022** Cell: **8520935776**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 302 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
ASHANNA GANGASARAF & Others .... Opponents

To,
OP-1 Ashanna Gangasaraf, S/O. Ramulu, Aged About: 45years, Occ: Police Constable, Pc No-3474, Ar- Adilabad, R/O. H.No 1/2, Taroda-B, Mdl : Jainath, Dist : Adilabad,Telangana.
Op-2 Bhumanna Mamidi, S/O. Ganganna, Aged About 44 Years, Occ: Police Constable,Pc No-3480, Ar- Adilabad, R/O. H.No.4-7-130, Vidya Nagar Colony, Adilabad,Telangana.
Op-3 Venkatesh Narpuri, S/O. Swami, Aged About 35 Years, Occ: Police Constable, Pc No-2900, Ar- Adilabad, R/O. H.No.1-3-155/2, Battisavargaon, Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 287 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
VENU GOPAL SANGAM & Others .... Opponents

To,
OP-1 Sangam Venu Gopal S/o. Rajeshwar, Aged About: 35years, Occ: Police Constable ARPC-2923, AR Adilabad 6PL Dist. Adilabad, R/o. H.No.4-7-182,Vidhaynagar, Adilabad. Dist: Adilabad, Telangana.
OP-2 Mohd Ahmed Hussain, S/o. Wazeed Hussain, aged about 40years, Occ: Police Constable PC-727, Adilabad Rural Dist. Adilabad., R/o. 4-5-25/1/A/1, Sanjaynagar, Adilabad, Dist: Adilabad, Telangana.
OP-3 Jaipathi Vishnu Vardan Raju, S/o. Narayana, aged about 37years, Occ: Police Constable ARPC-2433 Adilabad 5PL, Dist.Adilabad. R/o. H.No:7-7-44/50, Vidyanagar, Adilabad, Dist: Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 299 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
GODHAVARI DEVLLA, & Others .... Opponents

To,
OP-1 Godhavari Devlla, W/O. Shivaiah, Aged About: 50years, Occ: ., R/O. H.No. 1-1-10/A, Sriram Colony, Adilabad, Dist : Adilabad, Telangana.
Op-3 Saikiran Korenga, S/O. Jagge Rao, Aged About 22 Years, Occ: Office Sub-Ordinate,Govt. D I E T Adilabad, R/O. H.No. 2-21, Vill : Lokkuguda, Pipri, Mdl : Indarvelly, Dist : Adilabad, Telangana.
Op-4 Vinayak Devalla, S/O. Shivaiah, Aged About 25 Years, Occ:.,R/O. H.No. 1-1-10/A, Sri Ram Colony, Adilabad, Dist : Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad-I.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 280 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
RATHNA ARKA & Others .... Opponents

To,
OP-1 Rathna Arka, W/O. Govind Rao, Aged About: 45years, Occ: House Wife, R/O. H.No. 1-256, Vill: Pittagudem, Mdl: Sirpur - U, Dist: Komaram Bheem (Asifabad), Telangana.
OP-2 Govind Rao Arka, S/O. Manik Rao, Aged About 48 Years, Occ: Police Constable, Pc-2260 Ps Kerameri, R/O. H.No.1-256, Vill: Pittagudem, Mdl: Sirpur-U, Dist: KomaramBheem (Asifabad), Telangana.
OP-3 Ramulu Nimmala, S/O. Poshetty, Aged About 48 Years, Occ: Police Constable, Pc-2674, Ps Kerameri, R/O. H.No.4-4-24/2/137, Rickshaw Colony, Adilabad, Dist: Adilabad,Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 294 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
RAMESH MOSAM & Others .... Opponents

To,
OP-1 Ramesh Mosam, S/O. Durgaiah, Aged About: 50years, Occ: Linemen, A.A.E/O.P/ Rural, Adilabad, R/O. 7-7-44/56, Vidya Nagar, Adilabad, Adilabad, Telangana.
OP-2 Ravinder Pulluri, S/O. Bapu, Aged About 50 Years, Occ: Line Inspector Aae/Op/Bela Section, R/O. Hno.9-68, Teachers Colony, Adilabad, Adilabad, Telangana.
OP-3 Laxman Pawar, S/O. Shankar, Aged About 47 Years, Occ: Linemen Cm Qrt Bhoraj, R/O. 1-50, Buggaram, Neradigonda, Adilabad, Telangana.
OP-4 Venugopala Chary Polasa, S/O. Narayana, Aged About 40 Years, Occ: Senior Asst Aao/Ero/Adilabad, R/O. 9-166, Near Hanuman Temple, Teachers Colony, Adilabad, Adilabad, Telangana.
OP-6 Srinivas Pamiganti, S/O. Bheemaiah, Aged About 50 Years, Occ: Junior Linemen Ae/Op/Adilabad, R/O. H.No 3-3-505/6, Mahalaxmi Wada, Adilabad, Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 296 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
LAXMI PARELLY, & Others .... Opponents

To,
OP-1 Laxmi Parelly, W/O. Bhumanna, Aged About: 60years, Occ: Pension Holder, R/O. H.No.2-3-86, Bokkalaguda, Adilabad, Dist: Adilabad, Telangana.
OP-2 Sanjeev Kumar Yelnare, S/O. Gnanoba, Aged About 39 Years, Occ: Attender, Z.P.P-Adilabad, R/O. H.No.4-115, Vill: Inkerguda , Dhanora-B, Mdl: Indarvelly, Dist:Adilabad, Telangana.
Op-3 Rajam Venkata Rama Krishna Mantra, S/O. Ragava Chary, Aged About 45 Years, Occ:Jr. Asst. - M.P.D.O Indravelly, R/O. H.No. 7-7-44/G/2, Vidyanagar, Adilabad, Dist: Adilabad, Telangana.
Op-4 Hanumandlu Polasani, S/O. Linganna, Aged About 32 Years, Occ: Business, R/O. H.No.2-2-194, Khanapur Street, Adilabad, Dist: Adilabad, Telangana.
Op-5 Ashok Parelly, S/O. Bhumanna, Aged About 39 Years, Occ: Attender, Z.P.P, Adilabad, R/O. H.No. 2-3-86/1, Bokkalaguda, Adilabad, Dist: Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

పండిత్, పీఈటీ పోస్టులను ఉన్నతీకరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పండిత్, పీఈటీ పోస్టులను ఉన్నతీకరించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక పొచ్చన్న, హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. మంగళవారం జెడ్పీ కార్యాలయం ఎదుట బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రైమరీ వేతనాన్ని పొందుతున్న భాషా పండితులు, పిఈటిలు వెట్టిచాకిరికి గురవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పోస్టులను ఉన్నతీకరించి ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు భాషా పండితులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-నార్నూర్

ఈ నెల 12న హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో జరిగే సేవాలాల్ 284వ జయంతి కార్యక్రమానికి రావాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్‌కు మంగళవారం లంబాడా లైవ్ ఐక్యవేదిక నాయకులు ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్‌తో కలిసి జయంతి కరపత్రాలను విడుదల చేశారు. జయంతి ఉత్సవాలకు ప్రతిఒక్కరూ వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో లైవ్ సాంస్కృతిక రాష్ట్ర కార్యదర్శి నరహరిదాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జాదవ్ వసంత్‌రావ్, చవాన్ సేవాదాష్, బానోత్ రవీందర్, వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, గజానంద్, ముజూ, నాందేవ్ పాల్గొన్నారు.

గురుకులంలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని సోఫీనగర్‌లో గల తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్‌ను మంగళవారం నిర్వహించారు. 5వ తరగతి నుండి ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు గల 640 మంది విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వివిధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థినులను అనారోగ్య సమస్యలపై జాగ్రత్తలను తెలియజేశారు. వాతావరణ మార్పుల కారణంగా వచ్చే వ్యాధులు, కుష్ఠు రోగ నివారణ, చర్మ వ్యాధులపై అవగాహన కల్గించారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, ఆరోగ్య సూత్రాలను పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ అధికారి జొన్న వినోద్‌కుమార్, డా. సుష్మిత, డా.సాయిశిల్ప, హెచ్‌ఎఫ్‌లు శోభారాణి, శ్యామల, ప్రిన్సిపాల్ నీరడి గంగాశంకర్, సంస్కృత భాషా ప్రచార సమితి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు బి.వెంకట్, ఉపాధ్యాయులు మేరీ మార్గరేట్, రోహిణి, కల్పన, వనజ, జ్యోతి, సంతోశ్, ఓదేలు, ఆశా వర్కర్లు లక్ష్మి, సరోజ, పాల్గొన్నారు.

పోటీలు నిర్వహించడం అభినందనీయం

నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

తెలంగాణ ప్రభుత్వం కార్పొరేటు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధన ప్రారంభించిందని, విద్యార్థులు ఇంగ్లీష్‌లో పట్టు సాదించేలా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం అభినందనీయమని డీఈఓ ప్రణీత అన్నారు. మంగళవారం విద్యార్థుల్లో భాష సామర్థ్యాలు పెంచేలా స్పెల్ విజర్డ్ స్టోరీ టెల్లింగ్ పోటీలను చేపట్టారు. కాగా మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా స్థాయిలో పట్టణంలోని గజిటెడ్ నెంబర్ వన్ పాఠశాలలో పోటీలు నిర్వహించారు. దీనికి డీఈఓ ముఖ్యఅథితిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్‌లో లిజనింగ్, స్పీకింగ్, రిడింగ్, రైటింగ్‌లో నైపుణ్యం సాధించేలా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయని అన్నారు. మండల స్థాయిలో పోటీలు పూర్తి చేసి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబర్చాలని అన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్ పట్టు సాధించేలా కృషి చేస్తున్న ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో కంటె నర్సయ్య, పాఠశాల హెచ్‌ఎం నీలాదేవి, ఇంగ్లీస్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, ప్రధాన కార్యదర్శి అన్వర్, అజయ్, సంజయ్, సరిత, నవీన పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కుమురంభీం అసిఫాబాద్ జిల్లా బూర్గుడ గ్రామ పంచాయితీలోని కేస్లాపూర్ అభయ ఆంజనేయ విగ్రహ 12వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా వేద పండితులచే పూజ హోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలో జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఏఎస్పీ అచ్చేశ్వరరావు, ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక కేఆర్‌కే కాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు మెస్రం మీనా మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళ సంఘం నాయకురాలు తులసి, బీఎస్పీ నాయకురాలు కమల, భూమిక, సునీత, పద్మ పాల్గొన్నారు.


ఆదిలాబాద్ అర్బన్‌లో...

ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో...

రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను మంగళవారం ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభివృద్ధికి ఆమె ఎంతగానో కృషి చేసిందని ఆమె సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సంఘం సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు బంజ ఆశన్న, జిల్లా అధ్యక్షులు ఎం.గంగాధర్, జాయింట్ సెక్రటరీ గాజారి వినోద్ కుమార్, సభ్యులు రాహుల్ చంద్రాల, సూరం మల్లేష్, సబ్నే నానాక్ సింగ్ పాల్గొన్నారు.

తలమడుగు : రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం బ్లూభీమ్ యూత్ ఆధ్వర్యంలో రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. బ్లూభీమ్ యూత్ అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమేందర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపం వెలిగించారని అన్నారు. అంబేద్కర్ సాధించిన విజయాల వెనుక రమాబాయి శ్రమ, పట్టుదల కృషి ఎంతో ఉందన్నారు. అంబేద్కర్‌కు మానసికంగా, ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచిన రమాబాయి జీవితంలో ఎన్నో రకాల కష్టాలను ఎదుర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శనిగరపు రాములు, వంశీ, అనిల్, వినోద్, గంగాధర్ పాల్గొన్నారు.

ఇచ్చోడ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 126వ జయంతిని మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సంఘం నాయకులు, మహిళలు, చిన్నారులు ఘనంగా నిర్వహించారు. ముందుగా రమాబాయి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళ నాయకురాలు సారిక మాట్లాడుతూ అంబేద్కర్‌కు రమాబాయి చేసిన సేవలు, పడిన కష్టాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ కార్యదర్శి సొన్ కాంబ్లే కృష్ణ కుమార్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చౌహన్ సునీత, నాయకులు అరుణ్ కీల్లారే, నగేష్, పాల్గొన్నారు.


తలమడులో...


ఇచ్చోడలో...

క్రికెట్ క్రీడాకారిణి జక్కుల నిఖితకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్ కాలనీకి చెందిన నిరుపేద క్రీడాకారిణి జక్కుల నికితకు 1999-2000 ఎస్ఎస్సీ మిలీనియం బ్యాచ్ సభ్యులు మంగళవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ క్రీడాకారిని ఇటీవల పంజాబ్‌లో జరిగిన అండర్ ఆర్మ్ క్రికెట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైంది. 20 ఏండ్ల క్రితమే తండ్రి చనిపోవడంతో తల్లి గంగామణి అన్ని తానై కూతురిని పెంచింది. యువతి ఆసక్తికి అనుగుణంగా క్రీడా పోటీల్లో సైతం ప్రోత్సహించింది. ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు నేపాల్‌లో జరిగే ఇండోనేపాల్ 2023 కప్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంది. పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లడానికి కావాల్సిన ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతల సాయం కోరింది. కాగా ఆర్థిక సాయం అందజేసిన దాతలకు క్రీడాకారిని కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా అంతర్జాతీయ పోటీల్లోనూ మెరుగ్గా రాణించి గోల్డ్ మెడల్ సాధించి, మన ప్రాంతానికి వన్నె తేవాలని ఆకాంక్షిస్తూ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జన్నరపు శంకర్, కథలాపురం ప్రవీణ్, వేల్పుల నవీన్, దాతృక లక్ష్మణ్, ఎనగందుల నరేష్, కుసుమ రవి, కడార్ల లక్ష్మీనారాయణ, బీసీ మహేందర్, జక్క పరిమల్, గడ్డి గణేష్, మద్దికుంట సుబ్బారావు, నివర్తి మహేష్, బదావత్ అమర్ సింగ్ పాల్గొన్నారు.



వరి పంట పరిశీలన

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండలంలోని చెడ్వాయి గ్రామంలో వరి పంట పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి గౌసియాభేగం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటపై కాండం తొలుచు పురుగును పరిశీలించి దాని నివారణకు ప్లాంటామైసిస్ 0.2 గ్రాములు, ఎగ్జాకోనాజుల్ 2 ఎంఎల్ కలిపి ఎకరానికి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆమె వెంట రైతులు చౌదరి వెంకటేశ్, తిరుపతి ఉన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

4 నుండి 8 నెలల వయసు గల ఆవు దూడలు, లేగ దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలను వేయించాలని పశు వైద్యాధికారి రాకేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పోతపెల్లి గ్రామంలో వ్యాధి నివారణ టీకాలను వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి చంద్రమౌళి, సిబ్బంది సురేష్, శివ పాల్గొన్నారు.

వీఓఏల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తాండూర్

జిల్లా ఐకేపీ విఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షుడు జంబుజుల వెంకటేశం అద్వర్యంలో తాండూర్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ ఆలంఖాన్, ఉపాధ్యక్షుడు మేకల విష్ణు, సహాయ కార్యదర్శిగా వస్తూరి, రజిత, కోశాధికారిగా దుర్గం కరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షడు జంబిజుల వెంకటి పాల్గన్నారు.

హోంగార్డుల విధులు నిస్వార్థ సేవకు నిదర్శనం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హోంగార్డుల విధులు నిస్వార్థ సేవకు నిదర్శనమని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో ఇద్దరు హోంగార్డుల పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హజరయ్యారు. షేక్ రేహమతుల్లా, ఎం.అశోక్‌లు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారిని ఘనంగా సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో హోంగార్డులు పాత్ర కీలకమని, హోంగార్డులు విధులు నిర్వహించడం నిస్వార్థ సేవకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హోంగార్డు షేక్ రహమతుల్లాతో ఉన్న అనుబంధాన్ని జిల్లా ఎస్పీ కాసేపు ప్రస్తావించారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన ఇరువురు హోంగార్డులకు పూలమాలలు, శాలువాతో సత్కరించి బహుమతిని అందజేశారు. హోంగార్డులు ఉద్యోగంలో ఉన్నప్పుడే ప్రభుత్వ, ప్రయివేటు పెన్షన్ పథకాలలో చేరాలని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా పెన్షన్ వచ్చినప్పుడు కుటుంబ సభ్యులలో తమకంటూ ప్రత్యేకమైన గౌరవం లభిస్తుందని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బి.రాములు నాయక్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు డి వెంకటి, బి శ్రీపాల్, ఎం వంశీకృష్ణ, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆఫీస్ హెడ్ కానిస్టేబుళ్ల కే.రమేష్, అబ్దుల్ మాజీద్, సిబ్బంది, జైనులలుద్దీన్, భూమన్న పాల్గొన్నారు.